

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

సోమవారం 20 అక్టోబర్ 2025 పేజీలు 8


## ఎమ్మెల్యే సత్కరించిన కాంగ్రెస్ నేతలు



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండల కేంద్రంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తన సోంత డబ్బులు వెచ్చించి కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలను, కార్పోరేట్ పాఠశాలకి దీటుగా సకల సదుపాయాలతో ఏర్పాటు చేసి ఆదివారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఉడుగు శ్రీనివాస్, బోడిగే బాలకృష్ణ, పస్తం గంగారాములు కలిసి అభినందిస్తూ శాలువతో ఎమ్మెల్యేను సత్కరించారు.

## పత్తి అమ్ముకునే రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### మార్కెట్ కమిటి చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్



తిరుమలగిరి మేజర్ న్యూస్:- నియోజకవర్గంలో పత్తి పంటను పండించే రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రంలో అమ్ముకునేందుకు ముందస్తుగా వ్యవసాయఅధికారులను సంప్రదించి రిజిస్టేషన్ చేసుకొవాలని

తిరుమలగిరి మార్కెట్ కమిటి చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీదగ్గర ఉన్న స్మార్ట్ ఫోన్‌లలో కాపాకిసాన్ యాప్ ద్వారా లేదా మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయకేంద్రం ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకొని అందుబాటులో ఉన్నా సిసిఐ కొనుగోలు చేసే జిన్నింగ్ మిల్లు లో అమ్ముకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని పత్తి రైతులు ఈఅవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్‌లు రాపాక సోమేష్,అంగోత్ రాములు,దొడ్డ రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## గీత పనివారలకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః గీత పనివారలకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారికి ప్రయోజనాలు పెంపొందించాలని గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్‌లు అన్నారు. ఆదివారం గీత పనివారల సంఘం 68వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆ సంఘం నాయకుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గీత కార్మికుడికి భీమా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.గీత కార్మికుల కుటుంబాల సభ్యులకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలలో ప్రత్యేక కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. గీత పనివారు సామాజికంగా,ఆర్ధికంగా వెనుకబడి ఉన్నారని వారికి ప్రత్యేక ప్రయోజనాలు చేకూర్చేందుకు తమ సంఘం ఉద్య మిస్తుంద న్నారు.కార్యక్రమంలో నాయకులు దొంతగాని సత్యనారాయణ,సోమగాని కృష్ణ,బాలెబోయిన సత్యనారాయణ,కోల మట్టయ్య, చెన్నగాని సైదులు, బత్తిని శ్రీను, దొంతగాని వెంకటేశ్వర్లు, బత్తిని మల్లయ్య, ప్రసాద్, శంభులింగం పాల్గొన్నారు.







## మద్యం దుకాణాల దరఖాస్తు గడువు 23 వరకు పెంపు

### ఎక్సైజ్ సి ఐ అనంతయ్య

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రాష్ట్రంలో మద్యం దుకాణాల దరఖాస్తు గడువును ఈ నెల 23 వరకు పొడిగిస్తూ కమిషనర్ హరికిరణ్ ఉత్తర్వులు జారీ చేశారని నారాయణపేట ఎక్సైజ్ సి ఐ అనంతయ్య తెలిపారు. బీసీ బంద్, బ్యాంకులు బంద్‌లతో మద్యం షాపుకు దరఖాస్తులు వేసే ఉత్సాహ కులు రాలేకపోయామని, వారు చేస్తున్న విజ్ఞప్తి మేరకు దరఖాస్తులు స్వీకరించడానికి గడువి పెంచుతున్నట్లు కమిషనర్ పేర్కొన్నారని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ పేర్కొన్నారనీ తెలిపారు. ఈనెల 23న కలెక్టర్ల సమక్షంలో జరగాల్సిన మద్యం షాపుల డ్రా ను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 23 వరకు మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరించను న్నామని పేర్కొన్నారు. అలాగే ఈనెల 27వ తేదీన కలెక్టర్ల సమక్షంలో మద్యం షాపులకు డ్రాలు తీయనున్నట్లు పేర్కొన్నారు.

## పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వన్ డే ప్రోగ్రామ్



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు వన్ డే ప్రోగ్రాం లో భాగంగా కోయిల్ సాగర్ ,పిల్లలమర్రి, సైన్స్ ల్యాబ్ , మన్నెంకొండ, సందర్శించారు. విద్యార్థులు అబ్దుల్ కలాం ల్యాబ్ లో చాలా ఆసక్తికరమైన సూత్రాలతో కూడిన ప్రయోగాలను చూసి ఆనందపడ్డారు. అలాగే తెలంగాణ తిరుపతి గా పేరొందిన మన్నెంకొండ వెంకటేశ్వర స్వామి గుండంలో స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకుని తిరిగి పాఠశాలకు చేరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే సురేష్ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ,అమృత్ ,తిప్పన్న ,శంభులింగం ,కనకప్ప, బాలరాజ్ ,విజయలక్ష్మి,సిద్దేశ్వరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు అయినా 23 బోర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో దళితులకు అందజేసిన 3 ఎకరాల భూమిలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 23 బోర్లను మంజూరు చేయగా అదివారం ఏమ్మెల్యే పర్ణిక రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ తాసిల్దార్ సింధుజ, చిట్టెం మాధవరెడ్డి, కావాలి నరహరి, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## క్రికెట్లో గెలుపొందిన వారికి రివార్డు



**మద్దూరు సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని రేనివట్ల ప్రీమియం లీగ్ 9 సీజన్ కొనసాగింది. విజేతలుగా నిలిచిన వారికి బహుమతిపాటు ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి గెలుపొందిన వారికి తిరుమలాపురం వారికి 22 వేల రూపాయలు, రన్నర్ ఆఫ్ ది రెండో బహుమతి గెలుపొందిన వారికి 11,000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమం మోమినాపురం చందు ఆధ్వర్యంలో నిర్వహించగా, బహుమతులు ప్రధానం చేసిన వారి లో విజయ్ కుమార్ గౌడ్, మోహన్ గౌడ్, డాక్టర్ వెంకట్, అనిల్ కుమార్ గౌడ్, అప్పిరెడ్డిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మొర్రం టిప్పర్ పట్టివేత



**కృష్ణ సూర్య న్యూస్ :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొర్రం తరలిస్తున్న టిప్పర్ ను ఆదివారం పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని హిందుపూర్ దగ్గర ఎస్సై నవీద్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎస్ 06యూసీ5096 టిప్పర్ అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో పోలీసులు ఆపి తనిఖీ చేశారు. టిప్పర్ మొర్రం లోడుతో ఉండగా అనుమతులు అడగగా ఎలాంటి అనుమతులు పత్రాలు లేకుండా అక్రమంగా మొర్రం తరలిస్తున్నట్లు గుర్తించి పోలీస్ స్టేషన్ తరలించి విచారించారు. ఆనంతరం టిప్పర్ డ్రైవర్, యాజమాని మద్దూర్ వెంకటేష్ తండ్రి మారెప్ప పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఎవరైనా మొర్రం, ఇసుక తవ్వకాలు చేపట్టినా, అక్రమంగా రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నవీద్ హెచ్చరించారు.

# భక్తిశ్రద్ధలతో సుదర్శన మహా యజ్ఞం

**మద్దూరు సూర్య న్యూస్ :** మండలం మోమినాపూర్ గ్రామంలో విశ్వశాంతి రక్షణ మరో ఆధునిక శ్రేయస్సు కోసం నిర్వహించే ఒక శక్తివంతమైన సుదర్శన మహా యజ్ఞం లో ఆదివారం పిఎసిఎస్ చైర్మన్ గూళ్ళ నరసింహ ఆధ్వర్యంలో తన స్వగృహంలో నిర్వహించారు. వేద పండితులు మాట్లాడుతూ సుదర్శన యజ్ఞం ప్రముఖత వివరిస్తూ ఆధ్యాత్మిక శ్రేయస్సుతో ముడిపడి ఉందన్నారు. యజ్ఞంలో సుదర్శన చక్రం ప్రాముఖ్యత వివరిస్తూ జ్ఞానం ఆరోగ్యం ఆధ్యాత్మిక శ్రేయస్సుతో ముడిపడి ఉందన్నారు. ఈ యజ్ఞం మనసు ను ప్రశాంతంగా ఉంచి,ఏకగ్రత జ్ఞాపకశక్తిని పెంచుతుందని,ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతులై, జ్ఞానవంతులై మంచి జీవితాన్ని గడపాలని ఆయన ప్రార్థించారు. ఈ యజ్ఞంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, రెనివాట్ల శ్రీనివాస్ రెడ్డి,విజయ్ గౌడ్, అశోక్ గౌడ్, అనిల్ నాయక్, రఘు యాదవ్, నిడ్జింత విజయ్,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులు పాల్గొన్నారు.

## ధన్వాడలో సీఎం రేవంత్ రెడ్డి, పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం...

**- డిగ్రీ కళాశాలకు నిధులు మంజూరు పై పాలాభిషేకం**

**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రానికి పేట నియోజక వర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం 6 కోట్ల పదిలక్షలు మంజూరు చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పేట నియోజక వర్గం ఎమ్మెల్యే చిట్టెంపర్నిక రెడ్డి చిత్రపటాలకు ఆదివారం చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పేట ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి,చిట్టెం మాధవరెడ్డి, ఉంగరాల వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి దామోదర్ రెడ్డి, ధన్వాడ మండల అధ్యక్షులు కావలి



నరహరి, రాజేందర్రెడ్డి నాగేశ్వర్ రెడ్డి,మండల నాయకులు ఉగ్గరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వల్లంపల్లి రోడ్డు వినాయక దేవాలయం గర్భగుడి నిర్మాణానికి శ్రీకారం

**- భీష్మరాజ్ ఫౌండేషన్ శిల్పి కి 11 వెలు అడ్వాన్స్ చెక్కు**

**- డాక్టర్ కాకర్ల భీమయ్య కోరిక మేరకు దేవాలయ గర్భగుడి నిర్మాణనికి భీష్మారాజ్ ఫౌండేషన్ సహకారం**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా వల్లంపల్లి రోడ్డులో నిర్మాణంలో ఉన్న వినాయక దేవాలయం అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి. ఈ క్రమంలో గర్భగుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌లోని భీష్మరాజ్ ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ డా.రాజ్ కుమార్ రెడ్డి, దేవాలయం గర్భగుడి నిర్మాణ బాధ్యతలు స్వీకరించిన శిల్పి శ్రీకాంత్ రాజ్‌కు రూ.11,000 రూపాయల అడ్వాన్స్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా.రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "వల్లంపల్లి గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభిరుచి ఎంతో ప్రశంసనీయం. గర్భగుడి నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి, నాణ్యతతో కూడిన శిల్పకళను ప్రతిబింబించే విధంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాము. తదుపరి దశలో కమిటీ సమక్షంలో మరిన్ని నిధులు విడుదల చేస్తాము" అని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శిల్పి శ్రీకాంత్ రాజ్‌ను ఘనంగా సన్మానించి ఆయన శిల్పకళా నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఆయన ఈ దేవాలయం గర్భగుడి నిర్మాణాన్ని అత్యుత్తమ శిల్పరూపంలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నారాయణ ప్రజలు ఈ అభివృద్ధి కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ, భక్తుల సహకారంతో దేవాలయ నిర్మాణం మరింత వేగంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.

## సురక్షితంగా దీపావళి జరుపుకోవాలి

**- పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి**

**- బాణసంచాను బహిరంగ ప్రదేశంలో జరుపుకోవాలి**

**- ఎస్ఐ విక్రమ్**

**నవాబుపేట్ సూర్య న్యూస్:** దీపావళి పండుగను సురక్షితంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా జరుపుకోవాలని ఎస్సై విక్రమ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ...మండల పరిధిలోని ప్రజలందరూ దీపావళిని అగ్ని ప్రమాదాలు గాయాలు విపరీతమైన శబ్దాలు చేయకుండా జాగ్రత్తగా,బాధ్యతయుతంగా జరుపుకోవాలని,ముఖ్యంగా బాణసంచా కాల్చే సమయంలో పిల్లలను ఒంటరిగా వదిలిపెట్టరాదని తల్లిదండ్రుల పర్యవేక్షణలో టపాసులు కాల్చే విధంగా చూడాలని,బాణసంచాను కూడా ఇళ్ల మధ్యలో కాకుండా బహిరంగ ప్రదేశాలలో జరుపుకోవాలని,ఇంటిలో వెలిగించిన దీపాలను గమనిస్తూ ఉండాలని,ఏమైనా అగ్ని ప్రమాదాలు జరిగినట్లయితే వెంటనే ఫైర్ సర్వీస్ ఎమర్జెన్సీ టోల్-ఫ్రీ 112నంబర్ కు కాల్ చేయాలని,ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



# పత్తి విక్రయించే రైతులకు ప్రభుత్వం కొత్త యాప్....

**- కాపస్ కిసాన్ యాప్ ద్వారా రైతు నేరుగా స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం....**

**- ఆధార్ కార్డు మొబైల్ లింక్ అనుసనందం తప్పనిసరి.....**

**నర్వ సూర్య న్యూస్:** పత్తి పండించిన రైతులు తమ పండించిన పత్తిని విక్రయించేందుకు ప్రభుత్వ సరికొత్త యాప్ ను తీసుకో ని వచ్చింది అని మండల వ్యవసాయాధికారి అఖిల రెడ్డి తెలిపారు. రైతులు మోసపోకుండా నిజమైన రైతులు పత్తి పంటను సులభంగా మార్కెట్ కేంద్రాల్లో విక్రయించేందుకు రైతుల కోసం ప్రభుత్వం కపస్ కిసాన్ యాప్‌ను రూపొందించిందని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు ఆధార్ కార్డు లింక్ చేసిన మొబైల్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. కాబట్టి, రైతులు తమ మొబైల్ నంబర్ లింక్ చేయడం అవసరమని, లింక్ చేయనివారు స్లాట్ బుకింగ్ చేయలేరని స్పష్టం చేశారు. ఆధార్ కార్డు లింక్ చేసిన మొబైల్ నంబర్ లాగిన్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ గ్రామాల వారిగా ఏఈఓ లను సంప్రదించి మొబైల్ నెంబర్ను సరి చూసుకోవాలి, ఒకవేళ తప్పుగా ఉన్నట్లు అయితే ఏ ఈ ఓ లాగిన్ లో సరి చేసుకోవాలి. పత్తి విక్రయించే రైతులు ఈ యాప్‌ను ఉపయోగించి తమ పంటను సులభంగా విక్రయించాలన్నారు. మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో అఖిలారెడ్డి కోరారు.



# వడ్డేపల్లి ప్రైవేట్ బడుల్లో భద్రత ఎంత?

- విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ప్రైవేట్ పాఠశాలలు
- ఫిట్నెస్ లేని బస్సులు 75 శాతం
- ఎంఈఓ నరసింహులు దృష్టికి తీసుకువెళ్లిన చలనం లేదు

**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి నిబంధనలు పాటించని యాజమాన్యాలపై విద్యాధికారులు చర్యలు తీసుకుపోవడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. నర్సరీ నుంచి పదవ తరగతి వరకు అందిన కాడికి ఫీజులు దండుకుంటున్నాయి కేవలం నర్సరీకే 30 వేల రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల నడ్డి విడుస్తున్నాయి. స్కూలు యూనిఫాం పుస్తకాలు ముడిపెట్టి విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ విషయమై బీజేపీ జోగులాంబ గద్వాల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ.... కనిపించని నోటీస్ బోర్డు తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని ప్రవేట్ పాఠశాలల వైపు మొగ్గుచూపుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకున్న ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు నిబంధనలకు నీళ్లు వదిలేసాయి. నిబంధనల ప్రకారం పాఠశాలల్లో తాము వసూలు చేసే ఫీజు వివరాలను తరగతుల వారిగా నోటీసు బోర్డులో ఉంచాలి. కానీ నిబంధన ఏ ఒక్క పాఠశాలలో కూడా అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదు. ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులతో విద్యార్థులకు ప్రాణ సంకటం వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల ప్రైవేట్ పాఠశాలలు ఏ మాత్రం ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నాయి. గతంలో స్కూలు బస్సు కిందపడి విద్యార్థులు మరణించిన విద్యాసంస్థల నుండి కానీ, విద్యాధికారుల నుండి గాని ఏమాత్రం స్పందన లేకపోవడం హర్షనీయం. అనుభవం లేని డ్రైవర్లు బస్సులకు హెల్పర్లను ఉంచకపోవడం విద్యార్థుల పట్ల స్కూల్లో యాజమాన్యానికి ఉన్న నిర్లక్ష్యం బట్ట బయలుచేస్తున్నాయి స్కూలు యజమాన్య నిర్లక్ష్యానికి ఇంకా ఎంతమంది చిన్నారులు బలి కావాలో తెలియడం లేదు ఇకనైనా విద్యాధికారులు నిద్ర మేల్కొని భవిష్యత్ తరాలను కాపాడతాయని ఆశిద్దాం. కనీస వసతులు కల్పించండి. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి వేలకు వేలు ఫీజులు దండుకొనే విషయంలో ఉన్నంత శ్రద్ధ వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో లేదని చెప్పాలి. విద్యార్థులకు ఆటపాటలు అటు ఉంచితే మలమూత్రాలను కూడా ప్రశాంతంగా విసర్జించని పరిస్థితి దాపరించింది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యకు మినహా విద్యార్థుల భవిష్యత్తుకు ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు విద్యార్థుల నుంచి వేలకు వేలు ఫీజులు దండుకుంటున్న వారికి కావాల్సిన కనీసం మౌలిక వసతులను కల్పించడం లేదు విద్యార్థులకు తాగేందుకు సరిపడా మంచినీటిని కూడా అందుబాటులో ఉంచడం లేదని విమర్శలు ఉన్నాయి. పాఠశాలల్లో కూడా 4 5 మరుగుదొడ్లతో పాటు తొమ్మిది పది మూత్రశాలలు ఉంటాయి పాఠశాలల విరామం సమయంలో వాటి ముందు పిల్లలు చలో నిల్చవలసిన పరిస్థితి నెలకొంటుందని పలువురు వాపోతున్నారు. ఇక అమ్మాయిల ఇబ్బందులు వర్ణనాతీతం కొంతమంది బాలికలు బాత్రూంల సమస్యతో తగినంత నీరు త్రాగడం మానేస్తున్నట్లు కూడా తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఇది కొన్ని రుగ్మతలకు దారి తీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పాఠశాలల్లో మౌలిక వసతులపై స్పందించాల్సిన అవసరం ఉంది.



# అద్దె భవనాల్లో ఎస్సీ బాలుర రాష్టం.. ఇబ్బందుల్లో విద్యార్థులు..

**ఉండవల్లి సూర్య న్యూస్ :** పేద విద్యార్థుల్లో విద్యాభివృద్ధి కోసం అనేక సాంఘిక సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పాత భవనాలు శీతలావస్థకు చేరడంతో అద్దె భవనంలోనే హాస్టల్లో నిర్వహించిన సాగుతుంది. అద్దె భవనాల్లో వసతులు లేక ఆ సౌకర్యాల మధ్యన సదులు సాగే దుస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళ్ళితే ఉండవెల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలర హాస్టల్లో ని దుస్థితి. ఎస్సీ హాస్టల్లో ఐదు నుంచి పదో తరగతి విద్యార్థులు వసతులతో చదువు కోవాలి. ప్రభుత్వం ఉన్న హాస్టల్లో శిథిలావస్థకు చేరడంతో అద్దె భవనాల్లో అరకురానే గదులు. మూత్ర శాలలో మరుగుదొడ్లు స్నానపు గదులు. లేక విద్యార్థులు ఆరుబాటనే మూత్రసాలు మరుగుదొడ్లు స్నానాలు చేయాల్సిన దుస్థితి నేడు ఏర్పడింది. హాస్టల్లో సుమారు 120 మంది విద్యార్థులు అడ్మిషన్ పొంది నా వసతులు కల్పించాల్సిన బాధ్యత. ప్రభుత్వము ఉన్నతాధికారుల మీద ఉన్న నేడు ఉండవెల్లి ఎస్సీ బాలుర హాస్టల్లో పట్టించు కోలేని పరిస్థితులు కనబడుతున్నాయి. విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటూ సమీప గ్రామాల్లోని విద్యార్థులు ఇండ్లకు వెళ్లి నిద్రించే దుస్థితి ఉంది. మళ్లీ ఉదయం కాగానే హాస్టల్ కి వచ్చి టిఫిన్ చేసి పాఠశాలకు వెళ్లి చదువుకొని రాత్రి వేళలో ఏడు గంటల సమయంలో భోజనం చేసి ఇండ్లకు వెళ్లే ఉన్నారు. మధ్యాహ్న వేళ లో పాఠశాలను భోజనాలు చేసి చదువుకుంటున్నారు. ఉండవెల్లి ఎస్సీ హాస్టల్లో నిద్రించే విద్యార్థులు దూర ప్రాంతాల్లోని విద్యార్థులు మాత్రమే ఉండి నేల మీదనే నిద్రించే దుస్థితి ఉన్నది. ప్రభుత్వం సౌకర్యాలు కల్పించక లేకపోవడంతో నేల మీదనే కూర్చొని చదువుకునే దుస్థితి కనబడుతున్నది. సానాలు ఇంటి దగ్గరే చేసుకునే వస్తున్నారు. అద్దె భవన హాస్టల్లో గదుల సమస్య వేధిస.



# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి ఉత్సవ మకర తోరణం బహుకరణ

**కేటి దొడ్డి సూర్య న్యూస్ :** కేటిదొడ్డి: మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీ పాగుంట శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయానికి కేటిదొడ్డి మండల కేంద్రానికి చెందిన టీచర్ గోవింద్ కుటుంబ సభ్యులు ఉత్సవ మకర తోరణం ఆలయ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పెద్దలు వారిని సన్మానించారు ఈ కార్యక్రమం లో భక్తులు నవీన్ కుమార్,



రవిబాబు, వెంకటేష్ ఆనంద్, ద్వారకానందన్, కుశంక్ చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత సంతోషకరం

**చిన్నచింతకుంట, సూర్య న్యూస్ :** చిన్న చింతకుంట మండల పరిధిలో ఆయా గ్రామాల్లో స్థానిక సర్పంచ్ జెడ్పిటిసి ఎంపిటిసి ఎంపీపీ పోటీ చేసే అభ్యర్థులకు గతంలో ముగ్గురు పిల్లల సంతానం కలిగినవారికి అర్హత లేదని తెచ్చిన జీవోతో చాలామంది నిస్వార్థం ఏమి చేయాలని ఉన్నవారు కూడా నిరాశకు గురి కావడం జరిగింది. హైదరాబాద్ లో క్యాబినెట్ సమావేశం లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటాము అని మైనార్టీ మండల నాయకులు లాల్ కోట మోయిన్ తెలిపారు. బిముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అన్హరులు అనే నిబంధనతో గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక సంస్థల పోటీలకు దూరంగా ఉండటం జరిగింది. ముగ్గురు పిల్లలు ఉన్న ప్రతి నాయకుడు తాజా మాజీ ముఖ్యమంత్రికి మంత్రులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు.



# ఎంబీఏ ఎంసీఏ స్పాట్ ఎడిషన్స్ కై దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలో ఎంబీఏ ,ఎంసీఏ కోర్సులలో మిగిలిపోయిన సీట్ల స్పాట్ అడ్మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని పియూ రిజిస్ట్రార్ డా రమేష్ బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.కన్వీనర్ టీ జీ ఐసెట్ 2025 క్వాలిఫై అయినటువంటి మరియు క్వాలిఫై కానటువంటి విద్యార్థినీ విద్యార్థులు స్పాట్ అడ్మిషన్స్ కొరకు ఎంబీఏ మరియు ఎంసీఏ కోర్సులలో చేరే అటువంటి విద్యార్థినీ విద్యార్థులు అకాడమిక్ ఇయర్ 20 25 - 20 26 సీటు వెకెంట్ పొజిషన్ మరియు క్యాస్ట్ కేటగిరి వారీగా వెబ్సైట్లో అందుబాటులో ఉంటుందన్నారు. యూనివర్సిటీ పీజీ కాలేజ్ పాలమూరు యూనివర్సిటీ మహబూబ్నగర్ ఎంబీఏ 08 మరియు ఎంసీఏ 18, పీజీ సెంటర్ కొల్లాపూర్ ఎంబీఏ 09, పీజీ సెంటర్ గద్వాల్ ఎంబీఏ 16. పైన కనబరిచిన కాలేజీలో అడ్మిషన్ పొందుట కొరకు **www. palamuruunivetsity.ac. in** వెబ్సైట్ ద్వారా క్యాటగిరి వైజ్ రిజర్వేషన్ పొందుపరచామన్నారు.ఎవరైనా విద్యార్థిని విద్యార్థులు ఆ కేటగిరి వైజ్ గా స్పాట్ అడ్మిషన్ కొరకు ఈనెల 21 లోపు ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ సబ్మిషన్ చేసి 22 న ఆయా కళాశాలలో ప్రిన్సిపల్ ఆఫీసులో అప్లికేషన్స్ ఇచ్చి సీటు కన్ఫామ్ చేసుకోవాల్సిందిగా కోరారు.విద్యార్థిని విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని పి యు రిజిస్ట్రార్ రమేష్ బాబు తెలిపారు.

# ప్రభుత్వం అర్చకులను ఆదుకోవాలి.

## స్థానిక ప్రజా ప్రతినిధులు, చేయూతనందించాలి.

## ధర్మమే ధ్యేయంగా బ్రతుకుతున్న అర్చకులు.

## అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు.





**ఐజ.సూర్య న్యూస్ :** ధూపదీప నైవేద్య అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో ఇటిక్యాల మండలం కొత్త దేవరపల్లి గ్రామంలో స్వయంభుహు రంగనాథ స్వామి ఆలయంలో అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ జిల్లాల ఉపాధ్యక్షులు కోశాధికారులు ప్రధాన కార్యదర్శులు వివిధ మండలాల ఇన్చార్జిలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినటువంటి ప్రతి అర్చకుడికి ధన్యవాదాలు తెలియజేస్తూ అర్చకులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఈ ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగింది. అలాగే పార్టీలకతీతంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అర్చకులకు తోడ్పాటున అందించి తమ సహకారాన్ని కొనసాగించాలని సందర్భంగా వారు తెలియజేశారు. ప్రతి అర్చకుడికి ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రతి నెల సక్రమమైనటువంటి విధానంలో పారితోషికాలు వచ్చే విధంగా వారి వారి బయోడేటా అన్ని కూడా ఆధార్ బ్యాంక్ అకౌంటు ఆర్డర్ కాపీ అన్ని అర్చక సమాఖ్య కు అందిస్తే వాటిని దేవాదాయ శాఖకు పంపించడం జరుగుతుందని, ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి ఆలయ అర్చకులు వెంకటరములు ఉమ్మడి జిల్లాల ప్రతినిధి సేకరయ్య స్వామి అడవి స్వామి నాగరాజు మహిళా ప్రతినిధులు భక్తాదులు వివిధ గ్రామాల అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ లో ఎస్ ఆర్ రెడ్డి ఎన్నికల ప్రచారం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగుంట సునీత గెలుపు కోసం నారాయణపేట మాజీ ఎమ్మెల్యే జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి విత్రుత ప్రచారం నిర్వహిస్తున్నారు.ఆదివారం నియోజక వర్గంలోని రహ్మాత్ నగర్ డివిజన్ పరిధిలోని 102,103 భూత్ లలో అలాగే వినాయక్ నగర్,ఎచ్ ఎఫ్ నగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ వైపే ఉన్నారని మాగంటి సునీత గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఉదయ్ నగర్ కాలనీ అధ్యక్షులుగా అమరేందర్ సాగర్

కందుకూరు,మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19):
కర్మాన్‌ఘాట్ ఉదయ్‌నగర్ కాలనీ అధ్యక్షులుగా బల్గూరి అమరేందర్ సాగర్ ఎన్నియ్యారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో ప్రధానకార్యదర్శి దుబ్బాక శ్రీకాంత్, కోశాధికారి శ్రవణ్‌కుమార్, మిగితా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కమిటిని ఎన్నుకున్న కాలనీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# హిందువులంతా ఏకతాటిపై ఉండాలి

- ప్రధాన వక్త అన్నదానం సుబ్రమణ్యం
- చేవెళ్లలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19): హిందువులంతా ఏకతాటిపై ఉండాలని ప్రధాన వక్త అన్నదానం సుబ్రమణ్యం అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రచ్చబండ నుంచి పురవీదుల గుండా కేవీఆర్ గ్రౌండ్ వరకు స్వయం సేవకులు కవాతు నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో ఊరంతా మార్మోగింది. శతాబ్ది వేడుకలకు ప్రధాన వక్తగా అన్నదానం సుబ్రమణ్యం పాల్గొని ప్రసంగించారు. భారతదేశ అభివృద్ధి ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి గ్రామంలో శాఖలు విస్తరించి దేశభక్తి భావనను పెంపొందించాలన్నారు. స్వయం సేవకులు దేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన చరిత్ర ఉందని, పవిత్ర హింధూ ధర్మ, సంస్కృతి, సమాజ రక్షణే ఆర్ఎస్ఎస్ ద్యేయమని పేర్కొన్నారు. హిందూ సమాజాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆర్ఎస్ఎస్ అనుబంధంగా మహిళల కోసం రాష్ట్రీయ సేవిక సమితి పని చేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా 42 దేశాల్లో హిందూ స్వయం సేవక సంఘాలు సేవలు అందిస్తునాయన్నారు. కులవ్యవస్థతో సంబంధం లేకుండా సమానతా భావంతో ఆర్ఎస్ఎస్ ముందుకు సాగుతుందన్నారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ఎస్ వంటి మహనీయులు కూడా ఆర్ఎస్ఎస్ విధానాన్ని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. జాతి విద్రోహ శక్తులను తరిమి కొట్టడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ చేవెళ్ల ఖండ సంఘ చాలక్ బిల్లపాటి కృష్ణారెడ్డి, చిరుమని మహిపాల్‌రెడ్డి, మల్లేషం, మాజీ మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి, యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, సీనియర్‌నాయకులు సామ కృష్ణారెడ్డి, శర్వలింగం, జయశంకర్ తదితరులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం చేస్తున్న :రావుల కోళ్ల నాగరాజ్



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజ్.

## మంత్రిని కలిసిన మద్దెల శ్రీనివాస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19): యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ణ్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డ వివేక్ వెంకటస్వామిని మర్యాద పూర్వకంగా కలిసి దిపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దిపావళి పండుగను ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని మంత్రి సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా పని చేయాలని పిలుపునిచ్చారు. మంత్రిని కలిసిన వారిలో సమత సైనిక్‌దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్‌బౌధ నాగ, జిల్లా అధ్యక్షులు మాచన్‌పల్లి రామస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

### – కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్19): అనుకోని విధంగా ఆపదలకు గురై ఆధునిక వైద్యంకు దూరమయ్యే పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమాన్ని కాంక్షించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వసతులు కల్పించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చులు మంజూరుచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి కి చెందిన మెండె రాజుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన 32వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, గ్రామస్థులతో కలిసి మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది మంది పేదలకు ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, బాధిత కుటుంబీకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో దీపావళి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో సామాజిక సంఘకర్త ఘనాటే రాజు చిన్నారులతో కలిసి దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. అంగన్వాడిలో ఉన్న చిన్నారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం అంగన్వాడి టీచర్ సరస్వతి ఆయనను ఘనంగా సత్కరించారు.

## కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 19): అకస్మికంగా మరణించిన కార్మికుని కుటుంబానికి కార్మిక సంఘం సభ్యులు ఆర్థిక సహయం అందించారు. ఆదివారం మండల కేంద్రంలో ఉండే షాబుద్దిన్ మరణించిన విషయం తెలుసుకున్న కార్మిక సంఘం సభ్యులు 50 వేల రూపాయలను మృతుని భార్య గరీబ్‌కు అందించి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.

## మంచిరేవుల నుండి శబరిమలకు పాద యాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాములు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల నుండి శబరిమల అయ్యప్ప దేవాలయానికి పాదయాత్ర చేస్తూ బయలుదేరినఆనందు,సాయి , మధు ,రాము , శేఖర్ స్వామి, శివ. స్వాములు.

## శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామి మాసకళ్యాణం



నార్కెట్‌పల్లి,మేజర్‌న్యూస్‌ః మండలంలోని గోపాలపల్లి గ్రామ గుట్టపైన శ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి మాస కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి మాస కళ్యాణోత్సవంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజేశ్వరీదేవి, ఆలయ ఈవో చిట్టేటి వెంకటరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి




నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్ః ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాద సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే చెర్వుగట్టు గ్రామానికి చెందిన మేకల వెంకటరెడ్డి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మరొక ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో వెంకట్‌రెడ్డికి తీవ్ర గాయాలతో అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన








హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గ కేంద్రంలోని చంద్రపురి కాలనీ రోడ్ నెంబర్ 5 లోని మాధవాస్ న్యూరో క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ హేమంత్ కల్వకుంట్ల ఆధ్వర్యంలో ఉచిత నరాల పరీక్ష, షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ జయవీర్, రాకేష్, నాగరాజు, నరేందర్, విగ్నేష్, రాఘవ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులు కనబడిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి : సిఐ మన్మధకుమార్

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః చౌటుప్పల్ మండలం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు సిఐ మన్మధ కుమార్ తెలిపారు. దీపావళి పండుగకు స్వంత గ్రామలకు బయలుదేరుతున్న యజమానులు ఇంటికి తాళం వేసి, ఎలాంటి విలువైన వస్తువులు పెట్టవద్దని సూచించారు. నిరంతరం ఇంటిపై పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. కొత్త పాత వ్యక్తులను గమనించి వాళ్ళ వివరాలను తెలుసుకోవాలని అన్నారు. అపరిచిత వ్యక్తులను గమనించి వాళ్ళ వివరాలను తెలుసుకొవాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు కనబడిన వెంటనే బైక్ నెంబర్ ప్లేట్ గుర్తు పెట్టుకుని పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కాలనీలో నిఘా నేత్రాలు అమర్చే విధంగా చూడాలని, నిఘా నేత్రాలు వల్ల కాలనీలో ఎలాంటి అపరిచిత వ్యక్తులు తిరిగిన సులభంగా ఉంటుందని సిఐ పేర్కోనానరు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఫౌండేషన్ చైర్మన్ మనోజ్



నార్కెట్‌పల్లి,మేజర్‌న్యూస్‌ః మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పనస రవీందర్‌గౌడ్ శ్రీలత దంపతుల కుమార్తెకుమారుడు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో ఆదివారం చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్‌కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీర్తిపురస్కార్ అవార్డు అందుకున్న పిచ్చయ్యకు సన్మానం



పాలకవీడు,మేజర్‌న్యూస్‌ః వివిధ రకాల పాత్రలు పోషించి కళారంగానికి తాను ఒక ముద్దు బిడ్డగా పేరు ప్రఖ్యాతలు తెస్తున్న కళాకారుడు, కళాప్రపూర్ణ నట డాక్టర్ గుంటి పిచ్చయ్య కళారంగానికి చేస్తున్న సేవకు హైదరాబాద్‌లోని మంత్రుల క్వార్టర్స్ నందు ఈ నెల 13వ తేదీన రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పిచ్చయ్య తెలంగాణ కీర్తి పురస్కార్ అవార్డు అందుకోవడం జరిగింది. ఆదివారం విద్యుత్ అధికారి పందిరి శ్రీనివాస్ పిచ్చయ్యను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ రంగాలలో తన ప్రతిభా పాటవాలను చూపిస్తూ ఎన్నో అవార్డులు దక్కించుకుని తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారన్నారు.

# స్మార్ట్ వాటర్ డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్







హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సురాబాద్ డివిజన్ బెతస్తకాలని, మనసులో అది చిన్న చెరువు పరిసర ప్రాంతాల్లో రూ. 53 లక్షలతో నిర్మిస్తున్న స్మార్ట్ వాటర్ డ్రైన్ లైన్ పనులను ఆదివారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. సుదీర్ఘ ప్రణాళికతో వర్షపు నీరు చిన్న చెరువులోకి చేరేలా శాశ్వత పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు నీటి సంక్షోభం లేకుండా ప్రాంతీయ అభివృద్ధికి కీలక మలుపుగా మారుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పరిసర కాలనీల వాసులు నాంపల్లి కృష్ణ, పృధ్వీరాజ్, ప్రవీణ్ రెడ్డి, సుధాకర్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేను వేసే ప్రతి అడుగు నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసమే : నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్ మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ ఆదివారం అధికారికంగా కాంగ్రెస్ పార్టీ తరఫున బి -ఫారం ను రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో యువ నాయకుడు నవీన్ యాదవ్ గారి విజయమే ప్రజల విజయంగా నిలుస్తుందన్నారు నవీన్ యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఆశయాలు..విలువలు నాయకుల ఆశీస్సులు, ముఖ్యంగా జూబ్లీహిల్స్ ప్రజల విశ్వాసం నాకు ప్రేరణ.. నేను వేసే ప్రతి అడుగు నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసమే ఉంటుందని ఈ సంద ర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దీపాలు వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: దీపావళి వేడుకల్లో పటాకులు వేయించే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ సూచిం చారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ కాల్చేవారు జాగ్రత్తలు పాటిస్తూ, దూరంగా ఉండి పటాకులను కాల్చా లన్నారు. చిన్నపిల్లలు కళ్లద్దాలు ధరించి, పెద్దల సమక్షంలో పటాకులు పేల్చాలని సూచించారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
20 అక్టోబరు 2025

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989 – 1990 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ...బీవీఎన్ స్కూల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలిసి, తమ గురువు బస్వరాజ్‌ను శాలువాతో సత్కరించారు.అంతకుముందు చిన్నారులు కావేరి దీక్షిత్ నృత్య ప్రదర్శన, అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత యోగ క్షేమాలు తెలుసుకుని, పూర్వ స్మృతులు నేమరువేసుకున్నారు. సమాజ సేవ కోసం తోచిన స్థాయిలో సహకరించాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు అరవింద్, చారి, నర్సింలు, మోహన్ బాబు , అంజి, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ప్రకాష్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పర్ణిక



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో శనివారం రోజున ప్రమాదశవత్తు ఆక్సిడెంట్ అయ్యి గాయాలైన మండల నాయకులు సూర్య ప్రకాష్ ని మహబూబ్ నగర్ లోని ప్రైవేట్ నేహా షైన్ హాస్పిటల్ లో పరామర్శించిన నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## జిల్లా సైక్లింగ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలు




**మక్తల్ సూర్య న్యూస్ :** జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారము ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలు 14,16,18, సంవత్సరాల లోపు బాల బాలికలకు 5,10కి.మీ 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు, పురుషులకు 10,20 కి.మీ పోటీలు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి కొత్త గార్లపల్లి రోడ్డు లో నిర్వహించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. ఈ పోటీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి 300 మంది బాలబాలికలు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ పోటీలను బి.గోపాలం, కాంగ్రెస్ నాయకుడు కోళ్ల వెంకటేష్, జనసేన పార్టీ మక్తల్ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ప్రారంభించారు. ఈ పోటీలలో క్రీడానైపుణ్యతను ప్రదర్శించిన సైకిలింగ్ రైడర్స్ ను ఎంపిక చేసి, నవంబర్ 3 నుండి 5 వరకు రంగారెడ్డి జిల్లాలో జరుగు, రాష్ట్ర స్థాయి రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలకు పంపుతామని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు.కోళ్ల వెంకటేష్, మణికంఠ గౌడ్ మాట్లాడుతూ రిటైర్మెంట్ తర్వాత కూడా బి.గోపాలం నిత్యం క్రీడలు నిర్వహిస్తూ, వందల మందిని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడలకు పంపుతున్నారని, ఈ సందర్భంగా బి.గోపాలమును ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సైక్లింగ్ పోటీల కార్యక్రమంలో పిడీలు, పీఈటీలు విష్ణువర్ధన్ రెడ్డి, మీనా కుమారి, రేణుక, స్వరూప ,జగదీష్ ,అనిత, మంజుల ,త్రివేణి, దేవకమ్మ, లక్ష్మి, అనూష, గాయత్రి, వెన్నెల, సరోజ, తల్లిదండ్రులు రఘుగౌడ్, నాగరాజ్ గౌడ్, రాజేందర్ గౌడ్ ,300 మంది సైకిల్ రైడర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సిఐటియు జిల్లా రెండవ మహాసభలు







**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా రెండవ మహాసభలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి, పట్టణ కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ఎస్ఆర్ఎం ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు.ఈ సభలో ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకురాలు శారద హాజరై మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు అనేక ఆన్లైన్ పనులు అప్పజెప్తున్నాయని అయితే ఆన్లైన్లో పనులు చేసేందుకు మొబైల్ ఫోన్లు సహకరించడం లేదని, పాత ఫోన్లు పని చేయడం లేదని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానం వలన అంగన్వాడి కేంద్రాల ఉనికికే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఫ్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడీలకే అప్పచెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా మెస్స్ చార్జీలను పెంచాలని, కనీస వేతనం అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.పోషణ అభియాన్,పోషన్ ట్రాక్ ,ఫేస్ క్యాప్చర్ ,బయోమెట్రిక్ విధానం వలన అంగన్వాడీలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మహాసభలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రామ్, జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు ప్రసంగించారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరాజు ఈ మధ్యకాలంలో మరణించిన అంగన్వాడీ టీచర్లకు వెల్పర్లకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా మహాసభ నిమిషం పాటు లేచి మౌనం పాటించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ మహాసభలలో యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల నాయకులు నాగజ్యోతి, కవిత, భారతి , విజయలక్ష్మి, చంద్రకళ, రాధిక, రామలింగమ్మ, మక్తల్,మద్దూర్, నారాయణపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమం..

- బీసీ రిజర్వేషన్లు మా హక్కు
- బీసీ ఉద్యోగులు ఐక్యంగా ముందుకు సాగాలి..
- డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్...



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** రిజర్వేషన్లు మా హక్కు అని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 % రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండుతో జిల్లా కేంద్రంలో బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 200 ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.పాలిటెక్నిక్ కళాశాల నుంచి శంకర్ గంజ్, పాతబజార్, రాజీవ్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా మర్రికుంట వరకు సాగింది.అనంతరం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు ఎనమల కుర్మయ్య యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాచాల మాట్లాడారు. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీల రిజర్వేషన్లకు రాజ్యాంగభద్రత కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బీసీ రిజర్వేషన్లను యధావిధిగా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర బంద్ చారిత్రాత్మకంగా విజయవంతంగా జరిగిందని ఈ బంధు ద్వారనైనా బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు.ఇకనైనా కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లను చేర్చి రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమం సాగిద్దామని, బీసీల రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల పక్ష బీసీ నాయకులు సతీష్ యాదవ్, పగిడాల శ్రీనివాస్, చీర్ల చందర్, గట్టు యాదవ్, పలుస రమేష్ గౌడ్, వాకిటి శ్రీధర్, శంకర్ గౌడ్, దేవర శివ, అర్జున్ యాదవ్, కాగితాల గిరి, మధు యాదవ్,నాగరాజు, నరేందర్ సాగర్ బత్తుల జితేందర్, అరవింద్ నాయడు,ధర్మేంద్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ కలర్ బెల్ట్ అవార్డింగ్ టెస్ట్

- బెల్ట్ టెస్టులో పాల్గొన్న150 మంది విద్యార్థులు, సీనియర్ మాస్టర్లు
- ముఖ్య అతిథులుగా హాజరైన సిఐ రాంబాబు ,ఎస్ఐ ఆనంద్, ప్రజాప్రతినిధులు

**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట పట్టణం, వనపర్తి జిల్లాలో జరిగినటువంటి తైక్వాండో కలర్ బెల్ట్స్ అవార్డింగ్ టెస్ట్ లో పాల్గొన్న 150 పైగా విద్యార్థిని విద్యార్థులు బెల్టు టెస్ట్ పరీక్షలు ఉత్తీర్ణతలు అయ్యారు... ముఖ్య అతిథులుగా కొత్తకోట సిఐ రాంబాబు ,కొత్తకోట ఎస్సై ఆనంద్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయి మానసికంగా దృఢంగా తయారవుతారు. చదువుతోపాటు ఆటపాటల్లో కూడా ముందుండాలి వ్యాయం అనేది శరీరాన్ని ఉత్సాహంగా ఉండటానికి మెదడు చురుకుదంగా ఉంటుంది. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా చిన్నప్పటినుంచే క్రీడలపై మక్కువ పెంచాలి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే రేపు వారి భవిష్యత్తులో గవర్నమెంట్ ఉద్యోగంలో ఈ యొక్క సర్టిఫికెట్లు చాలా ఉపయోగపడతాయి కాబట్టి ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలి. విద్యార్థులకు చక్కటి శిక్షణ ఇస్తున్న టైక్వాండో కరాటే మాస్టర్ లను ఎస్సై సీఐలు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పి.ప్రశాంత్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్.జె. బోయోజ్, కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. శ్రీనివాసులు, మధునపురం మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్స్ నరేందర్ సాగర్, పెంటయ్య యాదవ్ ,మాజీ వార్డ్ సభ్యులు జెసిపి రాములు, సుభాష్ ,ముజీబ్ . బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బి. శ్రీనివాస్ యాదవ్ , వనపర్తి జిల్లా తైక్వాండో అధ్యక్షులు నరేష్ నాయుడు , మాస్టర్స్ శివ శంకర్ , పరశు రాములు, రవి , అలియాస్ జెట్లీ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్స్ సంతోష్, రమేష్ రెడ్డి, మాధవ్ , రామకృష్ణ , గౌతమ్, శ్రీను , జగదీష్ , యాదగిరి,శివయ్య , సురేష్, దేవేందర్ , అంజి, తదితరులు పాల్గొన్నారు.







## బీసీ ఉద్యోగ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**వనపర్తి టౌన్ సూర్య :** బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు చేపట్టిన మోటర్ బైక్ ర్యాలీ కి సంఘీభావం తెలిపి పాల్గొన్న ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిన్న జరిగిన బందును అన్ని వర్గాలు సహకరించి పెద్ద ఎత్తున బందు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆదివారం కావడంతో ఉద్యోగ సంఘాలు ముందుకు వచ్చి బైక్ ర్యాలీ చేసి ఒత్తిడి తెచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అలాగే ప్రజలు నిన్న జరిగిన బంద్ లో పాల్గొన్న పార్టీలను చూసి ఆశ్చర్యానికి లోనవుతున్నారని, బీసీలకు కనీసం 42 నుండి 45% వరకు అన్ని రంగాలలో అన్ని ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని లేనిచో ఉద్యమం చాలా ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు కురుమన్న నాయకత్వంలో ఉద్యోగ సంఘాలు ప్రజా సంఘాలు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు




**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలియజేశారు. దీపావళి ఆనందం, వెలుగుల పండుగగా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, బాణసంచా కాల్చేటప్పుడు తప్పనిసరిగా భద్రతా జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు. చిన్నారులు, యువత తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలని తెలిపారు. పండుగ సందర్భంగా ప్రమాదకరమైన బాణసంచా వాడకూడదని సూచించారు. ప్రజల భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసులు విధులు చేపట్టనున్నారని ఎస్పీ తెలిపారు. దీపావళి సందర్భంగా శాంతి, సౌహార్ద్ర వాతావరణం నెలకొనాలనీ, కుటుంబ సభ్యులతో సురక్షితంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో లింగాల విద్యార్థినుల ప్రతిభ




**లింగాల,సూర్య న్యూస్:** వెన్నుతట్టి ప్రోత్సహించాలే ఏరంగంలోనైనా రాణిస్తామని నిరూపించారు నల్లమల అటవీ ప్రాంతంలోని మండల కేంద్రమైన లింగాలకు చెందిన బాలికలు. కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియాలో భాగంగా తెలంగాణ రాష్ట్రస్థాయి బాలికల విభాగంలో అస్మిత కిక్ బాక్సింగ్ 2025-26 లీగ్ లో లింగాల ముఖేష్ అకాడమీ కు చెందిన నలుగురు బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరుచుతూ ఒక బంగారు,రెండు రజతాలు,ఒక కాంస్యంతో మొత్తంగా నాలుగు పథకాలను సాధించి సత్తా చాటడం పట్ల పలువురు ఆదివారం లింగాలలో జరిగిన కార్యక్రమంలో హర్షం వ్యక్తం చేశారు.శనివారం కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియాలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి బాలికల అస్మిత కిక్ బాక్సింగ్ 2025-26 పోటీల్లో లింగాల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న రష్మిక 30 కేజీల చిల్డ్రన్స్ ఫైట్ విభాగంలో ప్రవీణ్యం కనబరుచుతూ మొదటి స్థానం నిలిచి బంగారు పతాకాన్ని సాధించింది. దారారం గ్రామానికి చెందిన నాలుగవ తరగతి విద్యార్థిని దీక్షిత భాయ్ 30 కేజీల చిల్డ్రన్స్ ఫైట్ విభాగంలో ప్రతిభ కనబరుచుతూ రెండవ స్థానం పొంది రజత పథకాన్ని గెలుపొందింది. 27 కేజీల చిల్డ్రన్స్ విభాగంలో అప్పాయి పల్లికి చెందిన నాల్గవ తరగతి విద్యార్థిని సృజన రెండవ స్థానంతో రజత పథకాన్ని దక్కించుకుంది. తెలకపల్లి శాంతినికేతన్ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న లింగాలకు చెందిన హర్షిత 37 కిలోల ఫైట్ విభాగంలో తన నైపుణ్యంను ప్రదర్శిస్తూ మూడవ స్థానంతో కాంస్యం పతకాన్ని కైవసం చేసుకుంది. విజేతలైన నలుగురు అమ్మాయిలకు మహబూబ్ నగర్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, ఎ రవినాయక్ పథకాలను, గుర్తింపు దృవపత్రాలను అందజేసి ప్రశంసించారు. విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ఆత్మ రక్షణ క్రీడగా ప్రసిద్ధి చెందిన కరాటే, కిక్ బాక్సింగ్ లో శిక్షణ ఇస్తూ మెలుకువలు నేర్పిస్తున్న కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు మాస్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించి ఈ ప్రాంతానికి గర్వకారంగా నిలిచిన బాలికలను పలువురు అభినందించారు. విద్యతోపాటు కిక్ బాక్సింగ్ రంగం రాణించాలని ఆకాంక్షించారు.విద్యార్థినీలు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి ఉన్నత శిఖరాలకు చెరుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ సూచించారు. అభినందించిన వారిలోఎస్సై వెంకటేశ్వష్ గౌడ్, బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మంగమ్మ, శాంతినికేతన్ విద్యాలయం తెల్కపల్లి పాఠశాల ప్రిన్సిపల్ దీప సెభాస్టియన్,పాఠశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి,యాజమాన్యం సురేందర్ రావు ఇంద్రకుమార్, ఉపాధ్యాయులు తదితరులు ప్రశంషించారు.

## శిలాఫలకం కులగోట్టడంపై టిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం, ధర్నా.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం కుమ్మరోనిపల్లి గ్రామంలో గత ప్రభుత్వంలో 50 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లకు సంబంధించిన శిలాఫలకాన్ని అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జబ్బు పెద్దులు కూల కొట్టడంతో ఆదివారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు అమ్రాబాద్-మద్దిమడుగు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పెద్దలు గతంలో గ్రామానికి సంబంధించిన బోర్లు కూలగొట్టడం గొడవలకు దిగడం పల్లె ప్రకృతి వనాన్ని కూలగొట్టడం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో సైకోగా మారిన అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నేతలు గ్రామస్తులు కోరుతున్నారు. ఈ నిరసనతో రాకపోకలకు తీవ్రంగా అంతరాయం కలిగింది.

## సమస్యల పరిష్కారానికి కృషి న్యూ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు బొమ్మ రమేష్ యాదవ్



**అచ్చంపేట అర్బన్ సూర్య న్యూస్:** కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలు డ్రైనేజీ సిసి రోడ్ల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కౌన్సిలర్ సునీత శ్రీనివాస్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని కాలనీ అధ్యక్షుడు రమేష్ యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని న్యూ వెంకటేశ్వర కాలనీలో గౌరవ అధ్యక్షులు జైపాల్ నాయక్, సలహాదారులు అంజిలాల్, రావుఫ్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కాలనీ అధ్యక్షునిగా బొమ్మ రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా కుమార్ యాదవ్, ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీగా రాజు, ప్రచార కార్యదర్శిగా మహేష్ లను కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని కాలనీవాసులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ కాలనీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఎమ్మెల్యే, కౌన్సిలర్ మున్సిపల్ అధికారులతో కలిసి అభివృద్ధి పరుస్తామన్నారు అనంతరం ఎమ్మెల్యేని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రభాకర్, లోకేష్, నరేష్, సురేష్, అరవింద్, గోపాల్, ప్రవీణ్, మల్లేష్, నరేందర్, ప్రకాష్, రణధీర్, భాస్కర్,పాండు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యల్లో రాణించడం అభినందనీయం - ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షులు ఫరూక్ హుస్సేన్




**పాలమూరు సూర్య న్యూస్:** ముస్లిం విద్యార్థులు వైద్య విద్యలో రాణించడం అభినందనీయమని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుక్ హుస్సేన్ అన్నారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలోని మీర్ మహబూబ్ అలీ ఖాన్ స్మారక సమావేశ మందిరంలో 2025 నీట్ ఏ కేటగిరి లో ఎంపికైన 17 మంది ఎంబీబీఎస్ విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ల వల్ల వెనుకబడిన ముస్లింలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని, రిజర్వేషన్ ను 12 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాదర్ వలీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వహీద్ షా ఖాద్రి, కార్యదర్శి డాక్టర్ షేక్ ఫరీద్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ అబ్దుల్ రెహమాన్, నాయకులు సయ్యద్ సజ్జాద్ అహ్మద్, మహమ్మద్ జమీర్అహ్మద్, సయ్యద్ ఖాజా నిజాముద్దీన్, ఆల్ పార్టీ కోఆర్డినేషన్ కమిటీ జిల్లా అధ్యక్షులు మొహసిన్ ఖాన్, మొహమ్మద్ రహీం, నిజాముద్దీన్,మహమ్మద్ ఖయ్యూం నూరుల్ హసన్, వెంకట్రామ రెడ్డి, అజీమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బి జె పి నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపురం మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షుడు డి నారాయణ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఎంపీటీసీ స్థానం నుంచి అలాగే ప్రతి వార్డు నెంబర్ సర్పంచు గాను కచ్చితంగా భారతీయ జనతా పార్టీ పోటీలో ఉంటుందని జిల్లా అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నలవోతుల విష్ణువర్ధన్ నాయుడు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్, రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ జిల్లా అధ్యక్షుడు అయ్యవారి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెంటంపల్లి పురుషోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, మండల సీనియర్ నాయకులు రాములు యాదవ్, రాజు, మండల ఓబీసీ ప్రెసిడెంట్ మధు నాయుడు మండల యువమోర్చా అధ్యక్షుడు నరేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి సిట్టి రాజుల శివ, ఎల్ల స్వామి యాదవ్, మండల వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, మల్లేష్ యాదవ్, విరాట్ నాయుడు, బూత్ అధ్యక్షులు వెంకటేష్, రాజేష్, శివయ్య , తిరుపతయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ చరణ్ నాయుడు, జానీ, వినోద్ నాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## అశ్విని చంద్రశేఖర్ కు పి ఆర్ టి యు ఎస్ అధినేతల ఘన సత్కారం



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి, విద్యార్థుల ఉన్నతికి, సమాజ శ్రేయస్సుకు విశేష కృషి చేస్తూ ఇటీవల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం అందుకున్న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ ను పి ఆర్ టి యు టి ఎస్ అధినేతలు ఘనంగా సత్కరించారు. మహబూబ్ నగర్ లోని ఓం కన్వెన్షన్ హాల్ లో ఆదివారం జరిగిన పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్ రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి లు శాలువ , గజమాలతో సత్కరించి అభిందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి చంద్రశేఖర్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం దక్కడం అభినందనీయం అన్నారు.అను నిత్యం పాఠశాల ప్రగతి , విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి యే ఆశయంగా అశ్విని చంద్రశేఖర్ చేస్తున్న కృషి సమాజానికి స్ఫూర్తి దాయకం అన్నారు. ఉపాధ్యాయులుగా తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూనే పిఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తూ యూనియన్ పటిష్టతకు తనదైన శైలిలో సేవలు అందించడం ప్రశంసనీయం అన్నారు. కాగా తన సేవలను గుర్తించి సత్కరించిన పి ఆర్ టి యు అధినేతలకు ఈ సందర్భంగా అశ్విని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, నాయకులు రాజశేఖర్ గౌడ్, రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, అంజయ్య, సురేష్ రెడ్డి, పూరేందర్ రెడ్డి
తదితరులు పాల్గొన్నారు.

## చీకటిని పారదోలే వెలుగుల పండుగ - దీపావళి: నైతిక, సామాజిక విలువల సమ్మేళనం

### - హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు బిజ్వార్ మహేష్ గౌడ్





**ఊట్కూర్ సూర్య న్యూస్ :** చీకటిని పారదోలి వెలుగును నింపే దివ్యమైన రోజు దీపావళి అని తెలుగు ఉపన్యాసకులు, సామాజికవేత్త, హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆశ్వయుజ అమావాస్య రోజున జరుపుకునే ఈ విశిష్ట పండుగ అజ్ఞానం, దారిద్రం, భయం, నిరాశ, కాంతిహీనత వంటి చీకటిని పారదోలే ఆధ్యాత్మిక సందర్భమని ఆయన వివరించారు. భగవంతుడు పరంజ్యోతి స్వరూపిణి రూపంలో చీకటిని తొలగిస్తాడు. దీపావళి రోజున వెలిగించే దీపాలు చెడు శక్తులను తొలగించే సంకేతం అని అన్నారు. దీపం వల్ల సమస్త కార్యాలు నెరవేరుతాయని, మహాలక్ష్మి దీప కాంతులతో విరాజిల్లుతుందని బిజ్వార్ మహేష్ గౌడ్ తెలిపారు. దీపావళి రోజున నువ్వుల నూనె, ఆవు నేతితో ప్రమిదలను వెలిగించడం పూర్వపు ఆచారం. ఆ వెలుగే జగతికి శాంతి, ఆనందం చాటుతుంది అని చెప్పారు. దీపావళి పితృదేవతలను ఆరాధించే పండుగగానూ, లక్ష్మీదేవిని పూజించే శుభదినంగానూ పరిగణించబడుతుందని ఆయన వివరించారు. దీపావళి నుంచి కార్తీక మాసం వరకు ఆలయాల్లో, ఇళ్లలో దీపాలు వెలిగించడం అగ్నిహోత్రుడి ఆరాధనలో భాగమని అన్నారు. దీపావళి పండుగలో నీతి, బోధతో పాటు సామాజిక ప్రయోజనాలూ ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. వర్షాకాలం తర్వాత నిల్వ నీటిలో దోమలు, క్రిమికీటకాలు పెరగకుండా బాణసంచా కాల్చడం సహజ వైద్యంలా పనిచేస్తుంది. అలాగే చలిని తగ్గించడంలో దీపాలు ఉపశమనం ఇస్తాయి అని వివరించారు. మొత్తం మీద దీపావళి పండుగ సామాజిక ప్రయోజనాల సమాహారమని ఆయన అన్నారు. పురాణాల ప్రకారం సత్యభామ శ్రీకృష్ణుడికి పూజలు చేయకుండానే దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చి, లక్ష్మీ పూజ జరపడం వంటి విశేషాలు దీపావళి వైభవాన్ని ప్రతిబింబిస్తాయని చెప్పారు.

రంగుల రవళి... దీపావళి!

కనుల ముందు కాంతిరేఖలు, జీవితాల్లో ఆనంద మధురిమలు, తారాజువ్వల్లాంటి సంతోషాలు, మతాబుల్లాంటి జ్ఞాపకాలు చెడును అంతం చేసిన బాణం, నిషీధిలో వెలుగు పంచిన కాలం, నరకాసుర వధతో లోక కళ్యాణం సాధించిన విజయదినం. దీపావళి శుభాకాంక్షలు బిజ్వార్ అరుణ మహేష్ గౌడ్ ఎంఎస్సీ, బీఈడీ

## బహుజన రాజ్యాధికారి స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే : కొత్తగట్టు మల్లయ్య



తిరుమలగిరి మేజర్ న్యూస్:- బహుజన రాజ్యాధికారి స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావుపూలే అని సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య అన్నారు. శనివారం తిరుమలగిరి చౌరస్తాలో మహాత్మజ్యోతిరావుపూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసి,ఎస్సి,ఎస్టీ, మైనార్టీలందరూ విధ్య ఆర్ధిక రాజకీయ రంగాలల్లో ముందుకు వెళ్ళాలని 18వ శతాబ్దంలోనే కృషి చేసి బడుగుబలహీన వర్గాలకు మరీ ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు ,మహిళలకు విద్యను అందిస్తేనే వారు చైతన్యవంతమై ఆత్మగౌరవంతో ముందుకెళ్తారని పూలే సతీమణి సావిత్రిబాయిపూలేని చదువు నేర్పి భారతదేశంలొ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారాని అన్నారు.ఎన్నో సంఘసంస్కరణలు తెచ్చి అందిరికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన గొప్ప మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావుపూలే అని కొనియాడారు. ఈకార్యక్రమంలో సామాజిక ఉద్యమనాయకురాలు కొత్తగట్టు లలిత,కాంగ్రెస్ పార్టి మంఎల అధ్యక్షులు ఎల్సొజు నరేష్ , మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్,బీసీసంఘం నాయకులు కడెం మల్లయ్య , కందుకూరి ప్రవీణ్, చేను శ్రీనివాస్, ఎండికాసిం, సోమన్న, చంద్రమౌళి, యాదగిరి, బ్రహ్మం, దీన్‌దయాల్, షకిల్,కిష్టునాయక్,రామ్మూర్తి,కందుకూరి లక్ష్మయ్య,రాజు,దానయదయ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

**-సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్**



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు ఒక ప్రకటనలొ తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి, మనిషి తనలొని మూర్ఖత్వాన్ని అజ్ఞానం తొలగించుకొని జ్ఞాన దీపాలను వెలిగించుకొవాలని తాత్వికతను దీపాలు పండుగ మనకు అందిస్తుందని ఆయన తెలిపారు. దీపాలు పండుగకు హిందూ సంస్కృతిలో ప్రత్యేకతస్థానం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలను సుఖశాంతులతో వర్ధిల్లాలని దీపావళి సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి కరుణ కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.

## జగతని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి

**-భాజపా కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మునగాల అమరేందర్ రెడ్డి**



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః జగతని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి అని భాజపా కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మునగాల అమరేందర్ రెడ్డి ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలపారు. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని అన్నారు. శ్రీ లక్ష్మీదేవి అనుగ్రహంతో పాడిపంటలు, సర్వసంపదలు పోందాలని ఆయన ఆకాంక్షించారు.

## రాష్ట్ర కార్యవర్గ సమావేశానకి తరలి వెల్లిన ఎంఆర్ పిఎస్ నాయకులు




చౌటుప్పల్, మేజర్ న్యూస్ః భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై అనాగరిక దాడిని ఖండిస్తూ మాదగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో త్వరలేనే హైదరాబాద్ వేదికగా జరగబోయే పోరాటాల కోసం వరంగల్ లొ ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి మండలం నుండి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొయ లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు చీమ కండ్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎర్ర శంకర్, వికలాంగుల సంఘం మండల నాయకులు గడ్డం ప్రభాకర్, బోయ కిరణ్ కుమార్ తరలి వెళ్లారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులో 1987 -1988 బ్యాచ్‌కు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు (హుజూర్‌నగర్) చెందిన పదవతరగతి పూర్వ విద్యార్ధులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు క్రికెట్ పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పూర్వ విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేయించుకుని ఆడిపాడి ఆనంద ఉత్సాహాలతో జరుపుకున్నారు.విజేతలకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెండ్యాల నాగరాజు, కుక్కడపు కోటేశ్వరరావు,రవీందర్,విజయశంకర్,రామనరసింహారావు, జానీపాషా, చందాల శ్రీను, వెంకట్రావు, సులువ యాదగిరి,మిట్టపల్లి శ్రీను,సత్యనారాయణ పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్ష పదవికి ధరఖాస్తు



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆదివారం మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ దరఖాస్తు అందజేశారు. మునుగొడు శాసనసభ్యులు కొమటిరెడ్డి రాజ్ గొపాల్ రెడ్డి సహకారంతో ఏఐసిసీ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్ష ఎంపిక పరిశీలకులుగా శరత్ రౌత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రఘుమయి, రంగనాథ్‌లకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ దరఖాస్తు దాఖాలాలు చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోయ దేవేందర్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలి

**-పిఎసిఎస్ డైరెక్టర్ దూర్క కృష్ణ**



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః దీపావళి పండుగ ప్రజలందరి జీవితాలలో సరికొత్త వెలుగులు నింపాలని పిఏసిఎస్ డైరెక్టర్ దుర్క కృష్ణ ఆకాంక్షించారు. దీపావళి అంటేనే తమిరంపై సమరం అని పేర్కోనారు. అన్యాయల మీద న్యాయం, దుర్మార్గంపై ధర్మం సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీక అని అభివర్ణించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు.

## టిటిడి బోర్డు మెంబర్‌గా ఎన్నికైన శంకర్‌గౌడ్‌కు సన్మానం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః జనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆశీస్సులతో హిమాయత్ నగర్ టిటిడి బోర్డు మెంబర్‌గా ఎన్నికైన తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జి వేమూరి శంకర్‌గౌడ్‌ను టిటిడి దేవస్థానం నందు ఉమ్మడి నల్లగొండ జిల్లా జనసేన పార్టీ తరపున ఆదివారం జనసేన పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జనసేన పార్టీ నాయకులు గాజనబోయిన సైదులుయాదవ్, షేక్ హసన్‌మియా, గుణగంటి నాగరాజు,కోట్ర గోవర్ధన్, తోట నవీన్, గోనెల యశ్వంత్, కస్తాల అభిషేక్ పాల్గొన్నారు.

## అమ్మవారి ఒడిబియ్యం ప్రసాద వితరణ



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః పట్టణ కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కెండేయ స్వామి దేవస్థానం శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ 36వ వార్షికొత్సవ అమ్మవారి ఒడిబియ్యం ప్రసాద వితరణ ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గోశిక వినయ్ కుమార్, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు గోశిక నర్సింహ, ధర్మకర్తలు బడుగు లక్ష్మయ్య, బడుగు శ్రీరాములు, చిక్క నర్సింహ, వనం ధనుంజయ, గుర్రం వెంకటేశం, గుర్రం నర్సింహ, నొముల రఘునాథ్, బడుగు జయప్రకాశ్, గోశిక బాలరారజు తదితరులు పాల్గొన్నారు.